హైదరాబాద్ వార్త

నష్ట నివారణపై చర్యలు మొదలు

- ఫీడర్ల వారిగా ఎనర్జీ ఆడిట్
- ఇండస్ట్రీయల్ ఫీడర్లపై ప్రత్యేక దృష్టి
- సర్కిళ్ల వారీగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పెంపు



హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా నష్టాలు తగ్గించేలా డిస్కం చర్యలు మొదలుపెట్టింది. విద్యుత్ డిమాండ్‌కు పెరుగుతున్న క్రమంలో సరఫరా నష్టాలు తగ్గించేలా సర్కిళ్ల పరిధిలో ఫీడర్ల వారిగా ఎనర్జీ ఆడిట్ చేపట్టనున్నారు. గ్రేటర్‌జోన్ పరిధిలో రోజుకు 50 నుంచి 55మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవుతుంది. వేసవిలో విద్యుత్ వినియోగం 60-70ఎంయుల వరకూ చేరుతుంది. విద్యుత్ వినియోగం పెరుగుతున్న క్రమంలో సరఫరా నష్టాలు పెరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా చేస్తున్న యూనిట్లుతో పోల్చితే వసూలవుతున్న బిల్లులు తక్కువగా ఉంటున్నాయి. సర్కిళ్లలో సరఫరా అధికంగా నమోదవుతున్నా.. కొంతమంది అధికారులు సాంకేతిక నష్టాల రూపంలో వాటిని చూపిస్తు చేతులు దులుపుకుంటున్నారు. విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించుకునేందుకు ఇప్పటికే గ్రేటర్ జోన్ పరిధిలోల వేల సంఖ్యలో డిస్ట్రిబూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను పెంచుతున్నారు. విద్యుత్ స్థంబాల మధ్య దూరం తగ్గించడంతోపాటు పలు ప్రాంతాల్లో కొత్తలైన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సబ్‌స్టేషన్ల నుండి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఎన్నియూనినిట్లు విద్యుత్ సరఫరా అవుతుంది. డీటీఆర్‌ల నుండి కమర్షియల్ డొమెస్టిక్ కనెక్షన్లకు ఎన్నియూనిట్లు వెళ్తుందో లెక్కకడుతూ ఫీడర్ల వారిగా ఎనర్జీ ఆడిట్ చేపట్టనున్నారు. గ్రేటర్‌జోన్ పరిధిలో 33కేవీ 480ఫీడర్లు ,11కేవీ 2,230 ఫీడర్లు ఉన్నాయి. ఇండస్ట్రియల్ కేటగిరీలో 11కేవీ 460 ,33 కేవీ 128 ఫీడర్లు ఉన్నాయి. ఒక్కో ఫీడర్ పరిధిలో ఎనర్జీ ఆడిట్ నిర్వహించి ప్రతి యూనిట్‌ను లెక్కలోని తీసుకొస్తే ఫీడర్ల వారిగా బిల్లులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. శివారు ప్రాంతాలు వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ప్రతినెల పెరగుతున్న విద్యుత్ కనెక్షన్‌లు, ఆయా ఫీ డర్లపరిధిలో వినియోగం, బిల్లుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో హెచ్‌టీ విద్యుత్ కనెక్షన్లపై డిస్కం అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో హెచ్‌టీ కనెక్షన్లు దశలవారిగా తనిఖీ చేయడం, మీటర్ల పనితీరు పరిశీలించనున్నారు.

సర్కిళ్ల వారిగా విద్యుత్ కనెక్షన్లు.. గ్రేటర్ పరిధిలో తొమ్మిది సర్కిళ్లలో 56,37,574 విద్యుత్ కనెక్ష న్లు ఉన్నాయి. వీలో 46,10,213 గృహ, 7,46, 138 వాణిజ్య, 38,209 పారిశ్రామిక, 47,193 వీధిలైన్ల కనెక్షన్లు ఉన్నాయి. అందులో సికింద్రాబాద్ సర్కిల్‌లో 4,39, 045 విద్యుత్ కనెక్షన్లు ఉండగా.. బంజారాహిల్స్ సర్కిల్‌లో 3,29,344 కనెక్షన్లు ఉన్నాయి. హైదరాబాద్ సెంట్రల్‌లో 5,23,521 ఉండగా.. హైదరాబాద్ సౌత్‌లో 5,82,326 కనెక్షన్లు ఉన్నాయి. అలాగే సైబర్‌సిటీలో 5,21,809, మేడ్చల్ సర్కిల్ పరిధిలో 10,29,802, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 4,30,292 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అలాగే సైబర్ సిటీ, మేడ్చల్, సికింద్రాబాద్, హైదరాబాద్ సెంట్రల్, సౌత్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్ హబ్సిగూడ లలో మూడు చొప్పున ఆపరేషన్ డివిజన్‌లు ఉండగా బంజారాహిల్స్‌లో రెండు ఆపరేషన్ డివిజన్‌లు ఉన్నాయి.

ఒకే రోజు మహాశివరాత్రి, శనిత్రయోదశి

కళకళలాడుతున్న పండ్ల, పూల మార్కెట్‌లు ● అధిక ధరలతో వినియోగదారుల ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఈ సారి మహాశివరాత్రికి చాలా విశేషముంది. అరుదైనది. ఎందుకంటే 18న శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి శనివారం ఒకేరోజు వస్తున్నాయి. ఇలా ఈ విధంగా 144 సంవత్సరాలకు ఒకసారి వస్తోంది. ఇదొక అద్భుతయోగం. అత్యంత పుణ్య కాలం. ఇది మనతరానికి మన అదృష్టం. ఇందులో భాగంగా రెండు పండుగలు ఒకే రోజు రానుండడంతో పండ్లు, పూలతో షాపులన్నీ కిక్కిరిసిపోయాయి. శివరాత్రి వచ్చిందంటే చాలా వివిధ రకాల పండ్లకు భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. నగరవాసులకు అవసరమైన పండ్లు ఇప్పటికే మార్కెట్లకు చేరాయి. గతంకంటే అధికమొత్తంలో భారీ వాహనాల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి నగరంలోని ముఖ్యమైన మార్కెట్‌లకు తరలివస్తున్నాయి. గతంకంటే అధికమొత్తంలో లారీలో తరలివస్తుండడంతో కొత్తపేట, పహాడీషరీఫ్, బేగంపేట, గడ్డిఅన్నారం, మెహిదీపట్నం రైతు బజార్‌తో పాటు ఇతర ముఖ్యప్రాంతాలన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. కాగా హోల్‌సేల్ డీలర్లకు పెరిగిన డిమాండ్, పరిమిత నిల్వల కారణంగా మార్కెట్‌లలో పండ్ల ధరలు పెరిగాయని పలువురు పండ్ల విక్రేతలు తెలిపారు. ధరల పెంపు విషయానికి వస్తే, పూజకు ఎక్కువగా ఉపయోగించే ఆపిల్, నారిజం, నల్ల ద్రాక్ష, అరటి వంటి ప్రసిద్ధ పండ్లు గత నెలతో పోలిస్తే 30శాతం నుంచి 40శాతం పెరిగాయి. యాపిల్‌ధర రూ.30 పెరిగింది. గతంలో మార్కెట్‌లో కిలో రూ.90ఉన్న యాపిల్స్ ఇప్పుడు రూ.120 నుంచి రూ.150, కిలోకు రూ.100 ధర పలికిన నల్లద్రాక్ష గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం రూ.140 నుంచి రూ.160 వరకు విక్రయిస్తున్నారు. అదే విధంగా అరటిపండు ఇప్పుడు డజను రూ.40కి బదులుగా రూ.60 నుంచి రూ.80 విక్రయిస్తున్నారు. ఆరంజ్ ధర గతంలో రూ.60 ఉండగా ఇప్పుడు రూ.80కి చేరింది. పండగ సందర్భంగా కొబ్బరికాయకు డిమాండ్ పెరగడంతో ఒక్కో కాయ రూ.30 నుంచి రూ.35 వరకు విక్రయిస్తున్నారు. రాబోయే హోలీ కారణంగా మహాశివరాత్రి తర్వాత కూడా ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రవాణా, సరఫరా లోటు, పండగ సీజన్‌లో డిమాండ్ పరగడం వల్ల ధరలు పెరగుతున్నాయి. మరోవైపు మహాశివరాత్రి, శనిత్రయోదశి రెండు పండుగలు ఒకేరోజు రావడంతో పండ్ల ధరలు, పూల ధరలు విపరీ తంగా వ్యాపారస్తులు పెంచుతున్నారని వినియోగదారులు వాపుతున్నారు. మహాశివరాత్రి సమయంలో భక్తులఉ ఉపవాసం ఆచరిస్తారు, ఆ రోజు పం డ్లను మాత్రమే తీసుకుంటారు. అదనంగా పండ్లను దేవుడిని పూజించడానికి ఉపయోగిస్తారు. కాబట్టి పండుగల సమయంలో పండ్ల ధరలు పెంచుతున్నారని వాపోతున్నారు. మరోవైపు రెండు పండుగలు ఒకే రోజు రావడంతో మార్కెట్‌లన్నీ కళకళలాడుతున్నాయి. టన్నులకొద్ది పుచ్చకాయలు, కర్బూజ, దానిమ్మ, ద్రాక్ష, సంత్ర తదితర పండ్లు మార్కెట్‌లకు చేరడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. కాని పండ్ల రైతులు ఈసారి నిరాశే ఎదురవుతోం ది. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి, వ్యవప్రయాసాలకోర్చి పండ్లను జాగ్రత్తగా మార్కెట్‌కు తరలిస్తున్న రైతాంగానికి గిట్టుబాటు అవుతుందా అంటే లేదనే చెబుతున్నారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో కవిత పూజలు

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఉదయం అమీర్‌పేటలోని బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ రంగాచార్యులు ఆమెకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. తన తండ్రి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కవిత బల్కంపేట అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పంచామృత అభిషేకము, బంగారు చీరతో అలంకారం వేద పండితులచే రాజశ్యామల యాగం, మృత్యుజయ హోమం నిర్వహించారు. అనంతరం కవిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోశాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నామని తెలిపారు. బల్కంపేట అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్ అన్నపూర్ణ, చైర్మన్ సాయిబాబ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ రంగాచారి, అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు హనుమంతరావు, ప్రధనా కార్యదర్శి సంతోష్ మణికు మార్, సీనియర్ నాయకులు ఉమానాథ్‌గౌడ్, అశోక్ యాదవ్, బలరామ్, ఆంజనేయులు యాదవ్, నరసింహా, శివ, మహిళ నాయకురాలు లక్ష్మీ పాల్గొన్నారు.

యూపీకి గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : గుట్టుచప్పుడు కాకుండా ఉత్తరప్రదేశ్‌లోని మధురకు గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను మాదాపూర్ పోలీసులు అరెస్ట్‌చేశారు. యూపీకి చెందిన సౌరవ్ సింగ్, జై ప్రకాశ్ సింగ్, రాధా ముగ్గురు వ్యక్తులు ఒడిశా నుంచి హైదారాబాద్ మీదుగా ఉత్తరప్రదేశ్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రాగి కంకుల మాటున గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి 23,524 కేజీల గంజాయిని, ఒక కారు,మూడు సెల్‌ఫోన్‌లు, రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నారు, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ నుంచి కొండాపూర్ ఆర్‌టీఏ కార్యాలయం దగ్గర పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితులు గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించామని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు.

జీడిమెట్ల గ్రామంలో మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కుతు బ్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలోని శ్రీ మల్లిఖార్జునస్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న స్వామి వారి 52వ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. శనిత్రయోదశి శనివారం 18వతేదీన స్వామివారి విశేష పూజలు నిర్వహించబడతాయని, సాయంత్రం 4:00గంటలకు గంగాస్నానము, రాత్రి 7గంటలకు ఒగ్గు పూజారులచే స్వామివారి చరిత్రను వివరిస్తారని తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు రుద్రాభిషేకము,రుద్రహోమము, మధ్యాహ్నం 12:30గం టలకు స్వామివారి కళ్యాణ మహోత్సవము, సాంత్రం 4:30గంటలకు అగ్నిగుండము, సాయంత్రం 6గంటలకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

శివరాత్రికి శివాలయం ముస్తాబు

జీటీఎస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవానిశంకర అయ్యప్పసాయి బాబ ప్రాంగణంలో మహాశిరాత్రి పర్వదినానికి ముస్తాబైన శివాలయం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం కోసం ఈ నెల 18న శనివారం ఘనంగా నిర్వహించేందుకు జీటీఎస్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప సాయిబాబ దేవస్థానంలో శివాలయం ముస్తాబైంది. ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన విధంగా ఏర్పాట్లు పూర్తిచేశామని దేవాదాయ ధర్మాదాయశాఖ, జీటీఎస్ దేవాలయ చైర్మన్ చిన్నరమేష్ తెలిపారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్, వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ దేదిప్య విజయ్‌కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు.

బోరబండ స్వరాజ్‌నగర్‌లో.. మహాశిరాత్రి పర్వదినం వేడుకలను ఈ నెల 18 శనివారం నిర్వహించేందుకు బోరబండ స్వరాజ్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు కలవల సత్యనారాయణరావు తెలిపారు.

జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించిన నగర సిపి సి.వి.ఆనంద్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 డైరీని శుక్రవారం నగర పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యదర్శి ఇ. ఇ.చంద్రశేఖర్, హెచ్‌యుజె. అధ్యక్షులు అరుణ్‌కుమార్, కార్యదర్శి జగదీశ్ ప్రతినిధులు, రాజశేఖర్, రత్నాకర్, నాగవాని, క్రాంతి పాల్గొన్నారు.

థ్రిల్ సిటీలో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవం

69కిలోల భారీ కేక్ కటింగ్ చేసిన మంత్రి తలసాని ■ అలరించిన జబర్దస్త్ కళాకారులు

సీఎం కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా థ్రిల్ సిటీలో వేడుకల్లో పాల్గొన్న స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, నగర మేయర్, డిప్యూటీ మేయర్

బేగంపేట ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు 69వ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం పీ.వీ.మార్గ్‌లోని థ్రిల్ సీటీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, హోంమంత్రి మహమూద్ ఆలీ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 69కిలోల భారీ కేక్ కట్ చేసారు. డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు కే.కేశవరావు, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, ఎగ్గెమల్లేశం, సురభి వాణీదేవి, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి, ఎమ్యెల్యేలు దానం నాగేందర్, ముఠాగోపాల్, కార్పోరేషన్ ఛైర్మన్లు అనిల్ కుమార్, కొల్లూటి దామోదర్, సోమా భరత్‌కుమార్ గుప్తా, దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్, గ్యాదరి బాలమల్లు, రాంచందర్ నాయక్‌లు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ సంక్షే మ పథకాలను వివరిస్తూ కళాకారులు ఆట పాట ఎంతో ఆకట్టు కున్నాయి. జబర్దస్త్ కళాకారులు అప్పారావు, కార్తీక్, నవీన్ తన్మయి బృందం చేసిన కామెడీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కడుపుబ్బా నవ్వించారు. అదే విధంగా కేసీఆర్ జీవిత చరిత్ర రాజకీయ నేపథ్యంతో రూపొందించిన డాక్యుమెంటరీని వీక్షించారు.

పాడి పరిశ్రమ పాల సంస్కృతిని పెంచేందుకు ప్రభుత్వం కృషి

విజయ డెయిరీ చైర్మన్ సోమ భరత్‌కుమార్

విజయ డెయిరీ నూతన సంవత్సర కేలండర్, డైరీనీ ఆవిష్కరిస్తున్న చైర్మన్ సోమ భరత్‌కుమార్, ఎండి అధర్‌సిన్హ

తార్నాక, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: పాడి పరిశ్రమ, పాల సంస్కృతిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ (విజయ డెయిరీ) చైర్మన్ సోమ భరత్‌కుమార్ పేర్కొన్నారు. లాలాపేట్‌లోని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైయిరీ, కేలండర్‌ను ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ అధర్‌సిన్హ తో కలిస ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సోమభరత్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో విజయ డెయిరీ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరిగిపోతుందన్నారు. ప్రజలకు అవసరమైన పాల ఉత్పత్తులను పెంచేందుకు పాడి రైతులకు లాభం చేకూరే విధంగా తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలో సుమారు 2లక్షల పాడి పశువులను రైతులతో కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎండి అధర్ సిన్హ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆగస్టులో మెగా డెయిరీని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ భర్తడే సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ఈ. మల్లయ్య, ధ్రాన కార్యదర్శి కె.అరుణ్‌కుమార్ సలహాదారులు జీఎం. కామేష్, సంయుక్త కార్యదర్శి. శ్రీనివాస్, ఎన్. గోపాల్ సింగ్, బి. రమేష్, బి. శ్రీనివాస్, డా. కె.శ్రవణ్‌కుమార్‌వి, వి.మల్లికార్జున్ రావు, మధుసూదన్ రావు, పి.మోహన్ మురళి, జి.రేణుక, పి.అర్చనతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉండేలా కృషి చేయాలి

చందానగర్‌లో ఘనంగా గౌడ సంక్షేమసంఘం దాతలకు ఆత్మీయ సత్కారం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని గౌడ కుటుంబసభ్యులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐకమత్యంగా ఉండేలా శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం సభ్యులు కృషిచేయాలని గౌడ సంఘం నేత దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. చందానగర్‌లోని సుప్రజ ఫంక్షన్‌లో శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గౌడ సేవా ప్రముఖులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

విరాళాలు అందించిన దాతలు వీరే.. నందిగామ గ్రామంలో నిర్మించనున్న గౌడ హాస్టల్ భవనం కోసం రూ. 4లక్షల చొప్పున,యాదగిరిగుట్టలో గౌడ సత్రం కోసం 1లక్ష రూపాయలు నుంచి 10లక్షల వరకు 25 మంది విరాళాలను ప్రకటించారు. గౌడ సంఘం నాయకులు ఆశోక్ గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, కృష్ణగౌడ్, రాములు గౌడ్, శంకర్‌గౌడ్, యాదగిరి గౌడ్, మూల వెంకటేశ్ గౌడ్, బి.జగదీశ్వర్‌గౌడ్, రాచమళ్ల శ్రీనివాస్ గౌడ్, మద్దూరి రాధా కృష్ణ, రాచమళ్ల ఓంప్రకాశ్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మద్దూరి శివశంకర్ గౌడ్, నిమ్మల దాత్రినా థ్‌గౌడ్, నందికంది కరుణాకర్‌గౌడ్, చెగూరి మధురవేణి, నిమ్మల సాయికృష్ణగౌడ్, లోతుకొమ్ముల సాయి కుమార్ గౌడ్, రక్తపు రాములు గౌడ్, రక్తపు జగన్ గౌడ్, రక్తపు విఠల్ గౌడ్, రక్తపు నగేశ్ గౌడ్; రాచమళ్ల భాస్కర్ గౌడ్, కూన గౌరిదేవి, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, తోకలు బాలరాజ్ గౌడ్, కట్ట వెంకటేశ్‌గౌడ్, కొత్తపల్లి నర్సింగరావు, చిట్టి సుదర్శన్ గౌడ్; మూల అంజిబాబు గౌడ్, ఎరుకల వినోద్ గౌడ్, కుకునూరు శ్రీనివాస్‌గౌడ్; భీయ లింగంగౌడ్, దుర్గం వీరేశంగౌడ్, కూన సత్యంగౌడ్, దొడ్ల వెంకటేశ్ గౌడ్, సంఘం అమర్‌నాథ్ గౌడ్, సంఘం జనార్ధన్‌గౌడ్, పెదగౌని ధనుంజయ్‌గౌడ్, నరేంద్ర గౌడ్‌లు తమ విరాళాలను ప్రకటించారు.

ఆందోళనలు తగ్గించి ఆత్మవిశ్వాసం పెంచుతుంది యోగా

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

జ్యోతిప్రకాసనంచేసి యోగా మహోత్సవ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, గోపీచంద్ తదితర అతిథులు

నాంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : ప్రతీఒక్కరికి యోగా, ధ్యానం ఆందోళనలు తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, ఆలోచనలు, చర్యలను నియంత్రించడం, సమతుల్యాన్ని కాపాడడంలో ఎంతగానో ఉపయోగపడతాయన్న తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసెస్, సాంస్కృతికశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ జ్ఞానయోగం, ఆధ్యాత్మిక, భౌతిక అంశాలనూ సమతుల్యంగా కాపాడే యోగ్ మహోత్సవ్‌లో ఇంత పెద్దసంఖ్యలో ప్రజలు, యువత పాల్గొనడం చాలా ఆనందోత్సాహాలను కలిగిస్తుందని అన్నారు. శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ప్రముఖ భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి యోగా పండుగను లాంఛనం ప్రారంభించి, ప్రసంగించి యోగా, ధ్యానంలో పాల్గొని ఎంతోమందికి ఆదర్శం, స్ఫూర్తిగా నిలిచారు. భారత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వశాఖ, తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతికశాఖ సౌజన్యంతో హార్ట్‌ఫుల్‌నెస్ ద్వారా 3రోజుల యోగా మహోత్సవ్ హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 19వరకు జరిగే ఈ వేడుకల్లో ఉచితంగా పాల్గొనే అవకాశం కల్పించడం జరిగిందని, 10వేలమందికిపైగా పాల్గొంటారన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ యోగా మహోత్సవ్ ఆందోళన, బరువు నియంత్రణ, హైపర్ టెన్షన్, మధుమేహం అనే నాలుగు విభాగాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దేశంలో క్రీడలకు ప్రాధాన్యత పెరిగింది: ఎంపి లక్ష్మణ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: దేశంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత పెరిగిందని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి జనతా పార్కులో కిరణాలు సంక్షేమ సంఘం అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ టి.శైలజాగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలో విజేతలకు బహుమతులను అందించిన అనంతరం డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు రాణిస్తున్నారని, అందులో పరుగులరాణి పీటి.ఉష, క్రికెట్‌లో మిథాలి రాజ్, బాడ్మింటన్‌లో పివి.సింధు, చెస్‌లో విశ్వనాథన్ ఆనంద్ ఉన్నారని అన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వవిప్ గాంధీ, పికెట్ డిస్పెన్‌సరీలో మొక్కలు నాటుతున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు, 5వ వార్డు వాల్మీకి నగర్‌లో పవర్‌బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న గజ్జెల నాగేశ్

కేకు కోస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, చార్మినార్ వద్ద జరిగిన ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ బెంగాలీ సమితి ప్రతినిధులు, అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు

ఘనంగా సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు

కెపిహెచ్‌బి కాలనీ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు జన్మదినం శుభసందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నివాసం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ కార్పొరేటర్లు మాధవంర రోజాదేవి రంగారావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ రంగారావులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వమత ప్రార్థనలు చేశారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆశీర్వదించారు. అనంతరం జన్మదిన శుభాకాం క్షలు ఉన్న కెసిఆర్ చిత్రపటాలను అతికించిన గ్యాస్ బెలూన్‌లను ఆకాశంలోకి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, రాజేష్‌చంద్ర, కాశినాథ్‌యాదవ్, జి.శ్రీనివాస్, శివరాజ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అల్వాల్.. సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవుని అల్వాల్ మండల ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులుతో కలిసి వేడుకలో పాలు పంచుకున్నారు. కేకును కోసిన అనంతరం విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ ఆద్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు జరిగాయి. పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.

ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

మెహిదీపట్నం.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదిన వేడుకలు శుక్రవారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జియాగూడ, కార్వాన్, గుడిమల్కాపూర్, యాదవ భవన్ చౌరస్తా, లక్ష్మీనగర్ చౌరస్తా, లంగర్‌హౌస్ డివిజన్‌ల లో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్‌లను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. గుడిమల్కాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్నాల రంగారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్ చౌరస్తా నిర్వహించిన వేడుకల్లో ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్, గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్‌లు పాల్గొని కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్ కుమార్, తిరుమలేష్, సత్యనారాయణ, రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, అడికి మల్లిఖార్జున్, మాధవరెడ్డి, సంతోష్‌కుమార్, రమణ, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, శ్రీకాంత్, రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : శైలజా రెడ్డి

పేదలకు, అనాధలకు, మానసిక వికలాంగులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని శైలజా ఆర్యన్ పౌండేషన్ చైర్మన్ శైలజా తెలిపారు. ముఖ్య మంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహేంద్ర హిల్స్‌లోని శ్రీ విద్యా వికలాంగుల సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శైలజా ఆర్యన్ పౌండేషన్ సంస్థ లోగోను వ్యవస్తాపకురాలు శైలజారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ సంస్థను నెలకోల్పినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా సెంటర్ డైరెక్టర్ శాంతి వెంకట్, సంస్థ ఉపాధ్యక్షులు వివేక్, ప్రతినిధులు సత్య నారాయణ, జ్యోతిరెడ్డి, శివసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఎర్రోళ్ల శ్రీనివాస్

కంటోన్మెంట్.. కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. సిఎం కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పికెట్ డిస్పెనసరీలో పర్యటించి రోగులు, వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకట్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ విశాల్ పాల్గొన్నారు.

పవర్‌బోర్‌వెల్‌ను ప్రారంభించిన గజ్జెలనాగేశ్

ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తన సొంత నిధులతో కంటోన్మెంట్ 5వ వార్డు వాల్మీకి నగర్‌లో రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పవర్‌బోర్ వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తమ బస్తీలో పవర్‌బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసినందుకు స్థానికులు గజ్జెల నాగేశ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, నరేశ్ గౌడ్, వేణుగోపాల్, సత్య నారాయణ గౌడ్, మురళీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఒయులో వివిధ సామాజికి సేవా కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్వీ నేతలు

తార్నాక.. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో బీఆర్ఎస్వీ నాయకులు కొంపెల్లి నరేష్ ఆద్వర్యంలో ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ అవుతున్న పలువురి విధ్యార్థులకు గ్రూప్స్ మెటిరియల్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిదంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శిగా వెంకటేష్, మేకల రవి, బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి ఎర్రవండ్ల కృష్ణ,బూరుగు నవీన్ తదితరులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ భర్తీడేను పురస్కరించుకొని ప్రతియేట వివిద సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. విధ్యార్థులు కష్ట పడి చదివి ఉద్యోగం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, క్యాదాసు రవి, చారి, పవన్, హరి ప్రసాద్, కార్తిక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మొక్కకు నీరుపోస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్.. కేసీర్ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శుక్రవారం మొక్కలను నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అబ్‌కీబార్ కిసాన్ సర్కార్ నినాదంతో పట్టుసడలని ఉక్కు సంకల్పంతో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పద్మప్రసాద్, సబితారెడ్డి, రాము, వెంకటేష్, బట్ట మురళి,ఎల్ఐసీ శ్రీనివాస్, రమేష్, చంద్రమౌళి, లడ్డు, సురేష్, అసోసియేషన్ నాయకులు, ఎన్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద సిఎం కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

చార్మినార్.. చార్మినార్ నియోజ కవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం బిఆర్ఎస్ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావు పుట్టిన రోజు వేడుకలను బిఆర్ఎస్ నాయకులు నిర్వహించారు.చార్మినార వద్ద తెలంగాణ బెంగాలీ సమితి ప్రతి నిధులు కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు.చార్మినార్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో బిఆర్ఎస్ నాయకులు వివిధ కార్యక్రమాలు జరిపారు.

సింహవాహిణి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ

చాంద్రాయణగుట్ట.. ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి అమ్మవారికి ఆలయం ఫోర్‌మెన్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలభిషేకం చేశారు. అనంతరం లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళుతున్నారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు పోసాని సురేందర్ ముదిరాజ్, బద్రీనాథ్ గౌడ్, సి.శివకుమార్ యాదవ్, సీరా రాజ్‌కుమార్, నాయకులు తిరుపతి నాగరాజు, మాణిక్ ప్రభు గౌడ్, పోసాని సదానంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో.. ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా లాల్‌దర్వాజ పూల్‌బాగ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇంచార్జి ముప్పిడి సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జమ్మిచెట్టు రాజు, ఆలయ కమిటీ చైర్మన్ లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కకు నీరుపోస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

వాడ వాడలా ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నార్సింగి.. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ జన్మదిన వేడుకలు గండిపేట్ మండల పరిధిలోని వాడ వాడలా ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులంతా తమ తమ కార్యాలయాలలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారీ కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొంత మంది రక్తదానం చేశారు. మరికొంత మంది అన్నదానం చేసి ఆనందపరవశులయ్యారు. ప్రధాన కూడళ్లన్నీ గులాబీ మయంగా మార్చారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మేయర్ మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్ సాగర్‌గౌడ్, యూత్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ హరికృష్ణ, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నార్సింగి మున్సిపల్ పరిధిలో గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, నాయకులు పత్తిరాజు, హరిశంకర్ తదితరులు కేసీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. మణికొండలో ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేక్ కట్ చేసి అందరూ పంచుకొని తిన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపినట్లే దేశాధినేత అయ్యి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపాలని ఆకాంక్షించారు.

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

గండిపేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రామేశ్వరం నర్సిహ్మా ఆధ్వర్యంలో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

మణికొండలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి

క్రీడాకారులతో సమావేశమైన కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామకృష్ణ తదితరులు

వేసవి క్రీడా శిక్షణకు శ్రీకారం : రామకృష్ణ

కంటోన్మెంట్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో వేసవి క్రీడా శిక్షణ చేపట్టేందుకు శ్రీకారం చుడుతున్నామని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ప్రముఖ క్రీడాకారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభకనబర్చిన వారు ఉన్నారని తెలిపారు. వివిధ క్రీడల్లో అసక్తి ఉన్న క్రీడాకారులకు వేసవి క్రీడా శిక్షణలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. బోర్డు పరిధిలోని బోయిన్‌పల్లి, బొల్లారం, మట్‌పోర్ట్ క్రీడా మైదానాల్లో క్రీడా శిక్షణలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సూపరింటెండెంట్ నర్సింగ్, బోర్డు అధికారులు గోపాలక్రిష్ణ దాస్, పరశరామ్, నవీన్,ప్రముఖ క్రీడాకారులు ముఖేశ్, విక్టర్,అమల్, నాగరాజు, భరత్, సాయిబాబా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో అభివృద్ధి చెందాలి : క్రిషాంక్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. శుక్రవారం మట్‌పోర్ట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 1000 మంది విద్యార్థులకు ఆటవస్తువులు, నోటు పుస్తకాలు, పరీక్షప్యాడ్‌లు, టీచర్లకు కుర్చీలు ఉచితంగా అందజేశారు.

పన్నులు చెల్లించిన 50 వాహనాలను సీజ్ చేసిన రవాణా శాఖ అధికారులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారులు ఎనిమిది మంది సభ్యులతో ఒకటీంగా ఏర్పడి పన్ను చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతున్న వాహనదారులపై సోదాలు నిర్వహిస్తున్నారు. మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్‌నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు రవాణా అధికారి కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, వివిధ ప్రభుత్వరంగ సంస్థలు రవాణా శాఖకు పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించామని,జీహెచ్ఎంసీకి సంబందించిన వాహనాలకు షోకాజ్ నోటీసులు పంపించినప్పటికీ వాటికి సమా ధానం ఇవ్వకుండా తిరిగిపంపించారని తెలిపారు. ఈ విషయంపై రవాణా శాఖ వివిధ పత్రికల్లో వార్తలను ప్రచురించడం ద్వారా కొం త మంది వాహనదారులు తక్కువ అపరాధ రుసుముతో పన్నులు చెల్లించడంతో ప్రభుత్వానికి కొంత మేర ఆదాయం సమకూరిందన్నా రు. పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న 50వాహనాలను జప్తు చేశామని, ఇప్పటికైనా పన్నులు చెల్లించని వాహనదారులు సకాలంలో పన్నులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలన్నారు.

భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు

పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాకేష్ తివారీ,మధుసూధన్ యాదవ్

చార్మినార్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో శుక్రవారం పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని అందంగా అలంకరించారు.కాగా భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ రాకేష్ తివారీ,శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం కమిటి ప్రతినిధి మధుసూధన్ యాదవ్,గోపియాదవ్‌తో పాటు పలువురు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మ వారికి పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో మందిరం కమిటి ట్రస్టీ శశికళ,అలయ పూజారిలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌కే సాధ్యం

నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్

హాథ్ సే హాథ్ జోడో యాత్రలో అనిల్ కుమార్ యాదవ్

ధర్నాచౌక్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో దేశ వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని దోమలగూడ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు రాజకీయ లబ్ధి కోసం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవటం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు కాంగ్రెస్ దృష్టికి వచ్చాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికై ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు వి.డి.కృష్ణ, శ్రీరాములు యాదగిరి, ధర్మేందర్, గుర్రం శంకర్, పాశం అనిల్ కుమార్ యదవ్, మేడి సురేష్, బబ్లూ యాదవ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, దశరథ్, లక్ష్మణ్, బాబూరావ్ తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్లు, సెక్రటరీలకు సన్మానం

కార్పొరేటర్ అమృతను సత్కరిస్తున్న గౌతమ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: నూతనంగా నియమితులైన బిజెపి జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్లు, సెక్రటరీలు, విప్‌లు, అధికార ప్రతినిధులు ,ఆఫీస్ ఇంచార్జ్, కోశాధికారులను శుక్రవారం బిజెపి నగర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్‌రావు అభినందనలు తెలిపారు. అలాగే నల్లకుంట కార్పొరేటర్ అమృత కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆమెను సత్కరించారు.ఈసందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ కార్పొరేటర్ అమృత నిరంతం బిజెపి పార్టీ పటిష్టతకోసం చేసే కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. అందులో భాగంగానే ఆమె సేవలను గుర్తించి జిహెచ్ఎంసి కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మహంకాళీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్, కార్పొరేటర్లు పద్మా వెంకటేరెడ్డి, ఉమా రమేష్‌యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభలను వెలికితీసేందుకు విద్య వైజ్ఞానిక ప్రదర్శన దోహదం

ఎస్‌వియస్ రెడ్‌రోస్ హైస్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనలో నమూనాలను వివరిస్తున్న చిన్నారులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభలను వెలికితీసేందుకు విద్య వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో దోహద పడతాయని ఎస్‌వియస్ రెడ్‌రోస్ పాఠశాల కరస్పాండెంట్ నీల రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎస్సీఆర్ హిల్స్‌లో హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్‌న2లోని హెచ్‌వీఎస్ రెడ్ రోజ్ పాఠశాలలో విద్యా వైజ్ఞానికి ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులు వారిలో దాగిఉన్న నైపుణ్యంతో వివిధ రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. వారు తయారు చేసిన నమూనాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని చాంద్రాయణగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తలాబ్‌కట్ట అమాన్‌నగర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ రహమాన్ ఫారూకి అలియాస్ ఫారూక్(30) నిరుద్యోగి, చెడు అలవాట్లకు బానిసైన ఫారూకి బహదూర్‌పురా ప్రాంతానికి చెందిన మసూద్‌తో కలిసి తాళం వేసిన వాహనాలను ఎంచుకొని పాతబస్తీ భవానినగర్, చాంద్రాయణగుట్ట పోలీసుస్టేషన్‌ల పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చాంద్రాయణగుట్ట పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుండి నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఓమిని కారును స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు.

రోడ్డు తవ్వారు.. వాహన దారులకు ఇబ్బందులు తెచ్చిపెట్టారు

బేగంపేట ఫిబ్రవరి 17,ప్రభాతవార్త : కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైంది అధికారుల తీరు.పలు బస్తీలు ఒకే రోడ్డుపై ప్రయాణించే రోడ్డును ఒక వైపు తవ్వివేయడంతో ఆ రోడ్డు మరింత ఇరుకుగా మారింది. దీంతో ఆ మార్గంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ జాం అయింది. దీంతో వాహన దారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.బేగంపేట బ్రాహ్మణవాడీ,వడ్డెరబస్తీ, మాతాజీనగర్‌కు వెళ్లే రోడ్డును అధికారులు తవ్వేశారు.ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహన దారులకు ఇది తీవ్ర తలనొప్పిగా మారింది. ఈ ప్రాంతంలో ఉన్న ఓ ప్రయివేటు పాఠశాలకు సుదూర ప్రాంతాల నుంచి కార్లు, ఇతరత్రా వాహనాల్లో వచ్చేవారంతా ఫతేనగర్ లింక్‌రోడ్డుతో పాటు బేగంపేట పోస్టాఫీసు మార్గంలో వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుంటారు. దీంతోపై బస్తీల ప్రజలు సికింద్రాబాద్, అమీర్‌పేట ఎటువైపు వెళ్లాలన్నా, రావాలన్నా ఇదే మార్గంలో ప్రయా

కేంద్రప్రభుత్వ నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

గుడిమల్కాపూర్ యాదవభవన్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో బిజేపీ నాయకులు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్ తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలోనే కేంద్రప్రభుత్వ నిధులు ఉన్నాయన్నారు. శుక్రవారం బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు జి.సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ భవన్ చౌరస్తాలో ప్రజా గోస – బిజెపి భరోసా పేరుతో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఠాకూర్ అమర్‌సింగ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగడం లేదని, కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబంలోని అందరికి ఉద్యోగాలు వచ్చాయి కాని నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో బిజెపి కార్వాన్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల గోవర్ధన్ నాయకులు బండారి రాధిక, డిజ్వర్‌సింగ్, ముళ్ల భిక్షపతి, పూర్ణ చందర్, ఇంద్రసేనారెడ్డి, సుధాకర్‌యాదవ్, కరుణకుమారి, మల్లేష్‌యాదవ్, గిరిబాబు, శ్రీకాంత్‌గౌడ్, సురేందర్‌యాదవ్, రామక్రిష్ణ, శ్రీను, వెంకటేష్‌జోషి, రాజు మహిళలు పాల్గొన్నారు.

మెట్టుగూడ డివిజన్‌లో ఎక్కడ చూసినా సమస్యలే: అధ్యక్షులు శ్యామ్‌సుందర్‌గౌడ్

మాట్లాడుతున్న అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ తదితరులు

మెట్టుగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మెట్టుగూడ డివిజన్‌లో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తున్నాయని బిజేపీ జిల్లా అధ్యక్షులు శ్యామ్‌సుందర్‌గౌడ్ ఆరోపించారు. బిజేపీ ఆద్వర్యంలో ప్రజా గోస.. బిజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్యామ్‌సుందర్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడ చూసినా స్థానిక సమస్యలే కనిపిస్తున్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు విఫలమౌతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహాంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి శారదమల్లేష్, శక్తి కేంద్రం ఇంచార్జి బి.అంజయ్య, సహా ఇంచార్జి కె.రమేష్, పోలింగ్ బూత్ అధ్యక్షులు రమేష్, గోవిందర్ రాకేష్, శశికళ, వెంకటమ్మ, లక్ష్మి, అరుణ, సింహాచలం బాబు, మహేష్, విజయ్, కె.హరితో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు పాతబస్తీలో శివరాత్రి మహోత్సవాలు

చార్మినార్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : శ్రీ మహా శివరాత్రి మహోత్సవాలను ఈ నెల 18వ తేదీ శనివారం పాతబస్తీలోని అన్ని శివాలయాలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శివాలయాలను అందంగా అలంకరించారు. ఛత్రినాక శివగంగానగర్‌లోని శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయం, చార్‌కమాన్ శివాలయం, చార్మినార్ శ్రీ మహాదేవ్ మందిరం, ఎంతో పురాతనమైన కిషన్‌బాగ్ శ్రీ కాశీ బుగ్గ శివాలయం, హుస్సేనీఆలం శివ మందిరం, పురానాపూల్ శివాలయం, చేలాపుర శివ మందిరంతో పాటు పాతబస్తీలోని అన్ని శివాలయాలలో వైభవంగా శివరాత్రి మహోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. చార్మినార్ శ్రీ మహాదేవ్ మందిరంలో శనివారం ఇరవై ఒక్క వేల రుద్రాక్షలను పంపిణీ చేయనున్నామని మందిరం కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. శివరాత్రి సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్‌నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్‌లు

గోషామహాల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్య మంత్రి పుట్టిన రోజును పురస్కరించుకుని గోషామహాల్ నియోజకవర్గం టిఆర్ఎస్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమా ర్‌యాదవ్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు మేకలు, గొర్రెల అభివృద్ధి శాఖ చైర్మన్ దూద్‌మెట్ల బాల్‌రాజ్‌యాదవ్ తెలిపారు. ఈమేరకు అబిడ్స్‌లోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్‌దూత్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్‌లతో కలిసి ఆయూష్ కేంద్ర ఉచిత మెగా వైద్యశిభిరం పోస్టర్‌ను మేకల, గొర్రెల పెంపకం దారుల అభివృద్ధి శాఖ చైర్మన్ దూద్‌మెట్ల బాల్‌రాజ్ యాదవ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

రాష్ట్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

ప్రసంగిస్తున్న తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి చాలిచాలని జీవితాలతో తాత్కాలిక భృతిపై లక్షల మంది పనిచేస్తున్న వీరిని కష్టానికి తగిన ఫలితం ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యానికి గురిచేస్తున్నాయ న్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని టిఎంపిఎస్ కేంద్ర కార్యాలయంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గసమావేశం కోఆర్డినేటర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్ మాదిగ మాట్లాడుతూ కరోనా సమయంలో ధైర్యంగా నిజమైన సేవ చేసిన వారిలో పోలీసులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు అని, వారి ప్రాణాలను పణ్ణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయితీలు, నగర పంచాయితీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సరైన జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నిజమైన సమాజ చేస్తున్నవీరిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

అంధులకు ఇబ్బందికరమైన జీఓ 27ను రద్దుచేయాలి

సమావేశంలో పాల్గొన్న చొక్కారావు, రంగారావు, పరమేష్, అంజయ్య

నాంపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : అంధులకు ఎంతో ఇబ్బందికరమైన జీఓ నంబరు 27ను వెంటనే రద్దుచేయాలని డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ (డిడబ్ల్యూఎబి) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలిండియా కాన్ఫడరేసన్ ఆఫ్ బ్లైండ్ (ఏఐసిబి) కార్యదర్శి పొన్నగోటి చొక్కారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చొక్కారావు ఉపాధ్యక్షుడు ఎ.రంగారావు, కోశాధికారి ఎన్.పరమేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అంజయ్య, కార్యనిర్వాహక సభ్యుడు అజిత్‌కుమార్ తదితరులతో కలిసి సంస్థ తరఫున ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను కేక్‌కటేచేసి ఘనంగా నిర్వహించి ప్రసంగిస్తూ బిఆర్ఎస్ పార్టీతో జాతీయ రాజకీయాల్లో ప్రవేశించిన కెసిఆర్ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు బ్లైండ్‌లకు ఒకేభాష ఉండేలా కృషిచేయాలని, త్రిభాషా సూత్రం అమలుచేయాలని, కనీసం గతంలో మాదిరిగా 6 నుండి 10 వరకు పరీక్షలు నిర్వహించాలని కోరారు. అంధుల కోసం అన్ని ప్రత్యేక పాఠశాలలను ఒకే గొడుగుకిందకు సంక్షేమ లేదా విద్యాశాఖ కిందకు తీసుకురావాలన్నారు. అలాగే తెలంగాణలోని నాలుగు అంధపాఠశాలల బోధనా మాధ్యమాన్ని ఇంగ్లీషు మీడియంకు మార్చాలని, త్రిభాషలో అంటే స్థానిక భాష, ఆంగ్లం, హిందీలలో చదువుకోవడానికి అనుమతించడం ద్వారా దేశంలోని ఏరాష్ట్రంలోనైనా పనిచేయగలిగే అవకాశం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

హెచ్‌సిఏ అక్రమాలపై విచారణ చేయాలి : అర్షద్ అయూబ్

హెచ్‌సిఏలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ అధ్యక్షుడు అర్షద్ అయూబ్, శేష్‌నారాయణ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటిని సుప్రీంకోర్టు రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు అర్షద్ అయూబ్, మాజీ కార్యదర్శి శేష్ నారాయణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రికెట్‌ను గాడిన పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు కమిటికి గత హెచ్‌సిఏ చేసిన అక్రమాలను విన్నవిస్తామని తెలిపారు. గతంలో తాము స్టేడియం బయట టెంట్ వేసుకుని సమావేశం పెట్టుకున్నామని, స్టేడియానికి తాళాలు వేసి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. గత మ్యాచ్‌ల టిక్కెట్ల కుంభకోణంపై పోలీసులు విచారణ చేస్తున్నారని, అన్ని విషయాలు కమిటి దృష్టికి తీసుకుని వెళుతామన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు సుప్రీంకోర్టు ఆదేశించడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో మొత్తం 226 మంది సభ్యులు ఉన్నారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గత హెచ్‌సిఏ అధ్యక్షుడు అజారుద్దీన్ అరాచకాలను కమిటి దృష్టికి తీసుకుని వస్తామన్నారు. ఈ సమావేశంలో హెచ్‌సిఏ మాజీ ఉపాధ్యక్షుడు జాన్ మనోజ్, ఇతర కమిటి నేతలు పాల్గొన్నారు.

అంబర్‌పేటలో ఘనంగా కెసిఆర్ బర్త్ డే వేడుకలు

కెసిఆర్ బర్త్ డే కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో దిడ్డి రాంబాబు, డాక్టర్ ఓంప్రకాష్‌యాదవ్

కెసిఆర్ బర్త్ డే వేడుకల్లో కేక్‌కట్‌చేసిన గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు అంబర్‌పేట నియోజకవర్గం లో ఘ నంగా జరిగాయి. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. నల్లకుంట పాతరామాలయంలో శ్రీ సీతారాముల కల్యా ణవేడుకల్లో పాల్గొ న్నారు. అనంతరం గోల్నాక, కాచిగూడ, లింగంపల్లి, అంబర్ పేటలలో జరిగిన వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దిడ్డి రాంబాబు, డాక్టర్ ఓంప్రకాశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం ఫీవర్ ఆస్పత్రిలో పార్టీ కార్యకర్తలతో కలిసి రోగులకు పండ్ల పంపిణి చేశారు. అనంతరం గోల్నాకలోని కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య సంజీవని 'ఆయుష్మాన్‌భారత్' : కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య సంజీవని 'ఆయుష్మాన్‌భారత్' అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్ బస్తీలో ఏర్పాటు చేసిన 'ఆయుష్మాన్‌భారత్' ఆరోగ్య బీమా కార్డు నమోదు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నేత ఎ.వినయ్ కుమార్, పి.నర్సింగరావు, ఎం.ఉమేశ్, ఆకుల సురేందర్, నవీన్‌కుమార్, రెహ్మత్ ఆలీ, జీడీ.రాజు తదితరులు పాల్గొన్నారు. పావనీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, పేదలకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేసే విధంగా ఈ పథకం తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

బిజెపి మెడికల్ సెల్ ఆద్వర్యంలో మెడికల్ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

CLASSIFIEDS (వార్త VAARTHA CLASSIFIEDS)

CHANGE OF NAME

★ I, NIKHAT SULTANA, R/o, 19-4-418/1/12, Bahadurpura, Behind Metro Theatre, Hyderabad-64, have change name as NIKHATH SULTANA W/o KHALID BIN FARAJ MISRI.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

NOTICE

To: Date: 18/02/2023
Ms. J. Navya, D/o. Hari Hara Rao J, Age: 40 Yrs, Occ: Pvt Employee, R/o Plot No 111, Flat No. 401, H.No. 1-20-453, Venkatasainagar Colony, West Venkatapuram, Secunderabad-15

Madam,

Please take notice that my Client Subramaniyam Mahadevan filed for Divorce in the FCOP 1374/16 (IA.No 308/22) and Guardian ship Petition in GWOP 1638/16 for permanent custody of Master Advaith Subramaniyan, before the Hon'ble, *PDJ CUM* *III* *FAMILY COURT JUDGE MALKAJGIRI*.

Both the cases are posted on **03.03.2023** to further the proceedings. You are hereby informed to attend both the cases on **03.03.2023** failing which the cases will be heard in your absence as per the order of the Hon'ble Court.

By Order of the Court
RAJABAKSH SRINIVAS
Advocate, B.A. LLB.
403 4 th floor Meghana Gowrishankar Res.
West Marredpally
Sec-Bad 500026. TS
98490-10439

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.
Case No. 2015/MSEFC/2021

Dispute Between:
M/s. Exquisite Kitchens Pvt Ltd., Plot No.55, Jubilee Hills, Hyderabad, Telangana-500033.
...Claimant
Vs
M/s. Jashan Hospitality Services, C/o: Snort- pub & Night club, survey no.41/6, Opposite Meenakshi sky lounge, Novotel Road Hitex Road, Khanamet, Hyderabad, Telangana-81.
...Respondent

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on 25.02.2023 at 4.00 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
O.S.No.65 of 2023

Between:
Smt.RUQIA SULTANA and Others **...Plaintiffs**
AND
1. Sri Kolan Rupesh Reddy
2. All Concerned.
...Defendants

TO
The All Concerned

The above Plaintiffs filed the suit for declaration against the Defendants to Declare the Plaintiffs No.1 to 6 are the legal heirs and successors of GHOUSE PASHA who died on 07.08.2014 and Late RUQIYA BEGUM who died on 14.10.2006, in respect of the Suit Schedule Property, All that the House bearing Municipal Door No.8-6-146 having plinth area of 1000Sq.Ft, of R.C.C. roof, constructed on the Plot bearing No.140, admeasuring an area of 150 Sq.Yards, equivalent to 125.46 Sq.Mtrs, in Sy.No.57, situated at Karmanghat Village, Under L.B. Nagar Circle, G.H.M.C, Saroor nagar Revenue Mandal, Ranga Reddy District North: Plot No.139, South: Plot No.141, EAST: 25'Wide Road, West: Plot No.149. and said suit is posted on 27-02-2023 at about 10.30A.M. for filing any objection from any one and if no objection will receive from anyone the matter will be decided on merits before the said Hon'ble Court.

//By Order of the Court//
Sd/-M/s.K.RAJ REDDY, B.MADHUSUDHAN REDDY.
Advocates
Off: 17-1-386/SN/16&/16/1, S.N.Reddy Nagar, Sama Saraswathi Garden Lane, Champapet, Saidabad, Hyd-59.
Ph:8688882754

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL DIST. AT MALKAJGIRI
O.S.No. 14 OF 2023

Between:
1. **Smt. Derangula Thirupathamma** W/o late D. Srinivasulu, Aged about 46 years, Occupation House Hold,
2. **D. Uma Devi** D/o D. Srinivasulu, Aged about 32 years, Occupation House Hold.
3. **Derangula Shiva Kumar** S/o late D. Srinivasulu, Aged about 30 years, Occupation Pvt. Employee, R/o H.No. 4-69/2/1, Plot No.350, Budhanagar, Peerzadiguda Municipal Corporation, Medipally Mandal, Medchal Dist. **...Plaintiffs**

And
1. **The Tahsildar**, Medipally Mandal, Medchal Dist.
2. **All Concerned** **...Defendants**

NOTICE

To,
All Concerned **...Defendant No.2**
Please take notice that, the above named Plaintiff have filed the suit for Declaration, to declare the Plaintiffs are the legal heirs of **late D. Srinivasulu** and his below mentioned property i.e.. **SCHEDULE OF PROPERTY**: All that the House No.4-69/2/1, Plot No.350 Western Part in Sy.Nos.46, 47 and 48 admeasuring 186.55 Sq.yards or 155.95 Sq.mts. situated at Budhanagar, Peerzadiguda Village and Municipal Corporation, Medipally Mandal, Medchal Dist. (the then Peerzadiguda Village, Ghatkesar Mandal, Ranga Reddy Dist.) Bounded by: North: Plot No.348, South: 25' Wide Road, East: Plot No.350 Eastern Part, West: Plot No.349, and the same is pending before the above said Hon'ble Court for your appearance, if anybody have any claim or right on the above said property may appear before the Hon'ble Court with relevant documents either in person or through an advocate on **21.02.2023** at about 10.30 a.m. failing which the matter will be decided on merits.
(By Order of the Court)
Sd/- M/s. P.SREERAM REDDY MOHD. MAHABOOB ALI, MOHD. SIRAJ, Advocates
Advocate for Plaintiffs
Dwaraka Nagar, ZP Road, Hasthinapuram, L.B.Nagar, R.R.Dist.
Counsel for Plaintiffs

BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION: HYDERABAD
Case No.1107/MSEFC/2021

Dispute Between:
M/s Tirupati Balaji Enterprises., 4-3-161/31, IInd Floor, Macherla Complex, Hill Street, Ranigunj, Secunderabad, Telangana-500003.
...CLAIMANT
Vs
M/s. Essar Engineering and Infra Projects., K1708, Topaz Building K Rainbow Vistas Rock Garden, Cyber City Green Hills Road, Moosapet, Hyderabad, Telangana-500018. **...RESPONDENT**

NOTICE

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on 25.02.2023 at 12.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

//BY ORDER OF THE CHAIRMAN MSEFC : RANGA REDDY//

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No. 4079 of 2022

Between:
Canara Bank, Basheerbagh Branch, Hyderabad **...Plaintiff**
And
Smt. D. Sarada Devi **...Defendant**

To,
Smt. D. Sarada Devi W/o D. Arjun Raju, aged about 38 years, Occ: Business, R/o H.No. 3-9-103/39, Central Bank Colony, L.B. Nagar, R.R. Dist., Ph No: 7396322863.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.3,66,669/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **28th February, 2023,** at 10.30 a.m. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
Sd/- N. VENUGOPALA RAO
Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyderabad.
Cell: 98492 64568

సిఎం కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : మర్రి రాజశేఖర్ రెడ్డి

బోయిన్‌పల్లి బిఆర్ఎస్ పార్లమెంట్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్.. ముఖ్య మంత్రి కేసిఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, బంగారు దేశం చేయాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేశారని మల్కాగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లి సౌజన్య కాలనీలోని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసిఆర్ జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు బిఆర్ఎస్ పార్టీని ప్రవేశపెట్టారన్నారు. తెలం గాణలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన 500 సంక్షేమ పథ కాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, నళిని కిరణ్, శ్యామ్, ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు పెద్దాల నర్సింహా, ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రమణారెడ్డి, నాగేశ్, సురేశ్, సోమయ్య, శ్రీకాంత్, శ్రీధర్‌లతో పాటు కంటోన్మెంట్‌లోని రిసోర్స్ పర్సన్స్, ఆశా వర్కర్స్, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రాత్రింబవళ్లు కష్టపడ్డాం మాకు న్యాయం చేయండి

టిఈఈఏ అధ్యక్షులు శివాజీకి వినతిపత్రం ఇస్తున్న ఇంజనీర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్నామని, తమకు న్యాయం చేయడానికి ముందకు రావాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ పవర్ ఇంజీనర్స్ అసోసియేషన్లను ఇటీవల రివర్షన్‌కు గురైన విద్యుత్ ఇంజనీర్లు వేడుకుంటున్నారు. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కోలలో ఏపీ నుంచి వచ్చిన వారికి పదోన్నతులు కల్పించడానికి 166మంది తెలంగాణ ఇంజనీర్లకు రివర్షన్ ఇవ్వడం జరిగింది. రివర్షన్ ఇచ్చినప్పటి నుంచి బాధిత ఇంజనీర్లు విద్యుత్ సంస్థల యాజమాన్యాలతోపాటు మంత్రుల చుట్టూ తిరుగుతున్నా ఫలితంగా లేకుండా పోతుందని వాపోతున్నారు. రివర్షన్‌కు గురైన ఇంజనీర్లు తాజాగా విద్యుత్ సౌధలో సమావేశమై తమ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణకు చెందిన రెండు ఇంజనీర్స్ అసోసియేషన్లు ముందుకు రావాలని కోరుతూ టిఎస్‌పిఈఏ ,టిఈఈఏ అధ్యక్షులు రత్నాకర్‌రావు, శివాజీలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీ ఉద్యోగులను రిలీవ్ చేసిన సమయంలో రాత్రింభవళ్లు కష్టపడి విద్యుత్ ఉత్పత్తిలో ,విద్యుత్ సరఫరాలో కష్టపడ్డామని, మనరాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేశామని తెలిపారు. అరేడు సంవత్సరాలుగా ఉన్నత స్థానంలో పనిచేసిన తర్వాత రివర్షన్ ఇవ్వడం వల్ల తిరిగి కిందిస్థాయిలో పనిచేయడం ఆత్మాభిమానంతో కూడిన సమస్యగా గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. ట్రాన్స్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు ప్రత్యేక దృష్టి సారిస్తే తమ సమస్యకు పరిష్కారం సులభమువుతందని అన్నారు. ఈసమావేశంలో బాలాజీ, శ్రవణ్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న జి.శంకర్‌రాజు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : ప్రయాణించేటప్పుడు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షితంగా ప్ర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పట్ల ప్రజల ఆగ్రహం : దేప

కరపత్రాల పంపిణీ చేస్తున్న నరసింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విధానాల పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర 3వరోజు పాదయాత్ర ఆర్కేపురం డివిజన్ యాదవ్ నగర్‌కాలనీలో గడపగడపకు తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ ప్రబుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో ప్రబుత్వ సంస్థలను కార్పోరేట్ దిగ్గజాలకు దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. మహేశ్వరంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు జంగారెడ్డి, చిగురింత నర్సింహారెడ్డి, బంగారుబాబు, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పున్న గణేష్‌నేత, సామిడి గోపాల్‌రెడ్డి, బండి మధు, నల్లెంకి ధన రాజ్‌గౌడ్, చల్ల బాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ శివ, యాదగిరిగౌడ్, సైదులు పాల్గొన్నారు.

కారణజన్ముడు సిఎం కేసీఆర్ : శివమణి

కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

కుషాయిగూడ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కాప్రా డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్‌రెడ్డితో కలిసి డివిజన్ కార్పోరేటర్ స్వర్ణరాజు శివమణి ముఖ్యఅతిథిగాహాజరై సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి కెసిఆర్ నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కమిటీ సబ్యులు కొప్పుల కుమార్, మీడియా సెల్ కన్వీనర్ డైరీ భాస్కర్‌గౌడ్, నాయకులు ఎర్రన్న గారి చంద్రారెడ్డి, పవన్ కుమార్, మచ్చ శ్రీకాంత్ గౌడ్, సురేఖ, నాగదేవి, సరిత, గీత, సరోజ, రేగళ్ల సతీష్‌రెడ్డి, పుష్పమల్ల శ్రీనివాస్, మల్లారెడ్డి, అరవింద్, గిల్బర్ట్, దిమ్మాటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ జన్మదినం సందర్భంగా శాంతినికేతన్‌లో అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న లక్షీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ దంపతులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్న రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌతమి నగర్ కాలనీలోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసారు. అనంతరం మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, శేఖర్, శాంతిరెడ్డి, స్వప్న, కృష్ణ, ఖలీద్, రంజిత్‌గౌడ్, మనీష్‌గౌడ్, సాయికుమార్ పాల్గొన్నారు.

తెలంగాణా మోడల్‌గా దేశాభివృద్ధి : సామ సుందర్‌రెడ్డి

చిన్నారులకు కేకు తినిపిస్తున్న సామ సుందర్‌రెడ్డి

వేడుకల్లో పాల్గొన్న రఘుమారెడ్డి, వెంకటేష ంగౌడ్

కేకు కట్ చేస్తున్న శ్రీనివాసరావు

సైదాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణా మోడల్‌గా రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ చరిత్ర సృష్టించనుందని యాకుత్‌పుర నియోజకవర్గ బిఆర్ఎస్ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి అన్నారు. సిఎంకెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా సింగరేణికాలనీలోని అంగన్‌వాడి పాఠశాలలో ఆయన కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మెట్టు భాస్కర్‌రెడ్డి, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల వసతి గృహంలో... ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా చంపాపేటలోని దివ్యాంగుల వసతి గృహంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముదుపు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, ఓరిగంటి వెంకటేషంగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

ముద్రబోయిన ఆధ్వర్యంలో... ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, బెల్ధ నర్సింహాగుప్తా, శ్రవణ్ కుమార్, చందు, శ్రీధర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నర్రె శ్రీనివాస్, మధుసాగర్, పార్వతి, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కెసిఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న సుదీర్‌రెడ్డి, కొప్పుల, జక్కిడి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ యువనేత, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో మన్సూరాబాద్ చౌరస్తాలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్‌రెడ్డి కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పుస్తకాలు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్‌రెడ్డి, హనుమాన్ దేవస్థానం చైర్మన్ ఈశ్వ రమ్మయాదవ్, నాయకులు జగదీశ్‌యాదవ్, వెంకటరెడ్డి, బాస్కర్‌రెడ్డి, రాంకోటి, రామచంద్రరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి : కార్పొరేటర్ గీత

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్

ఉప్పల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ దేశానికి ఆదర్శంగా నిలుస్తారని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా చిలుకానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రాఘవేంద్ర నగర్‌కాలనీలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బజారు జగన్‌గౌడ్, ఏదుల కొండల్‌రెడ్డి, డివిజన్‌కార్యదర్శి జగన్, అబ్బుబాయ్, అశోక్‌చారి, కైలాసం, ఆటోశ్రీను, ముద్దం శ్రీనివాస్, నారాయణరెడ్డి, మహిళా నాయకురాలు సుభద్ర, సరిత, సైనాజ్‌బేగం, అంజలి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపిన బిజెపి గుండాలను అరెస్ట్ చేయాలి: మురుకుంట్ల

ఆర్కేపురం చౌరస్తాలో ధర్నా చేస్తున్న అరవింద్‌శర్మ

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆర్కేపురం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గురువారం అర్ధరాత్రి బిజెపి గుండాలు చింపివేశారని మహేశ్వర నియోజకవర్గం ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆరోపించారు. ఫ్లెక్సీ చింపడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆర్‌కెపురంచౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌తో కలిసి వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ బిజెపి నాయకులు కావాలనే ఫ్లెక్సీలు చింపివేయడం జరిగిందన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతమైతే వాళ్ళ ఇంటిని ముట్టడిస్తామన్నారు. మాసహనాన్ని అలుసుగా తీసుకోవద్దని హెచ్చరించారు. తలుచుకుంటే బిజెపి నాయకులు డివిజన్లో తిరగలేరన్నారు. కాగా వారు చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

సోషల్ ఆడిట్‌ను పరిశీలించిన కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

కార్డుదారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : ఐఎస్‌సదన్ డివిజన్‌లోని రేషన్ దుకాణాల్లో సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి పరిశీలించారు. కార్డుదారులతో మాట్లాడి రేషన్‌ను సక్రమంగా ఇస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రేషన్‌ను ఇవ్వాలని, దుకాణాలు సమయపాలన పాటించాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి : చెకొలేకార్

మలక్‌పేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్రకు మద్దతుగా ఆయన మలక్‌పేట సలీం నగర్‌నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

పూర్తయిన ఫ్లైఓవర్‌పైకి వాహనాలను అనుమతించాలి: రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఇప్పటికే మొత్తం పనులు పూర్తయిన ఎల్‌బినగర్ ఫ్లై ఓవర్‌ను వెంటనే ప్రారంభించాలని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానికులతో కలిసి ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ఫ్లైఓవర్‌ను ప్రారంభించకపోవడం సరికాదన్నారు. పనులు పూర్తయిన ఫ్లైఓవర్‌పైకి వాహనాలను అనుమతించాలని, ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత ప్రారంభోత్సవం చేయాలని ఆయన కోరారు.

కెసిఆర్ దోపిడిని అంతమొందిస్తాం

ప్రజాగోస కార్యక్రమంలో పాల్గొన్న సామ రంగారెడ్డి, పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి దోపిడీని బిజెపి అంతమందిస్తుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కొత్తపేట మోహన్‌నగర్‌లో యాస్పల్‌గౌడ్, ఉపేందర్‌సింగ్, సాయినాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్నర్‌మీటింగ్‌లోవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబానికి చేరుతున్నాయని ఆరోపించారు. పేదలకు దళిత బంధు, మూడు ఎకరాలభూమి, వృద్ధులకు పింఛన్, రేషన్ కార్డులు ఇవ్వలేదని, హైదరాబాద్‌ని డల్లాస్‌గా మారుస్తామన్న కేసీఆర్ డివిజన్ అభివృద్ధికి రూపాయి కూడా ఇవ్వకుండా జిహెచ్ఎంసిని అప్పుల ఉబిలోకి తోసేశారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, సుందర్‌నారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

తార్నాకలో ఘనంగా వేడుకలు

వేడుకలు జరుపుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పన్నాల

తార్నాక, నాచారం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంవద్ద డిప్యూటీ మేయర్, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.

మల్లాపూర్‌లో... సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రిలో రోగులకు కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా వార్డు కార్యాలయం వద్ద సంబురాలు జరుపుకొని స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి తండా వాసుగౌడ్, రాపోలు సతీష్‌గౌడ్, ఫైళ్ల ప్రవీణ్, ఉపేందర్‌రావు, ధర్మారెడ్డి, కోటేశ్వరి, ఎల్లుబాయ్, పీరు నాయక్, జబ్బార్, పద్మారెడ్డి, నాగారం బాబు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలా పనుల్లో నాణ్యత పాటించాలి

నాలా పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని పాత రామంతాపూర్‌లో ఓపెన్ నాలా పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలాపనుల్లో నాణ్యత పాటించాలని, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ నాగమణి, ఎఇ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, కిసాన్ మోర్చ నేత మామిళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంగూడ ప్రీమియర్ లీగ్ విజేత బ్లూ వారియర్స్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో నిర్వహించిన గుర్రంగూడ ప్రీమియర్ లీగ్ పోటీల్లో విజేతగా బ్లూ వారియర్స్ జట్టు నిలిచింది. గత 11 రోజులుగా ప్రతిష్టాత్మకంగా జరిగిన పోటీల్లో పలు జట్లు పోటీ పడగా చివరకు ఫైనల్‌లో బ్లూ వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ పోటీ అనంతరం విజేతలకు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దడిగ శంకర్, మాజీ వర్సన్ ఇంఛార్జి జక్కిడి జంగారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

కేర్ వారియర్స్ ఫౌండేషన్‌లో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

పిల్లలతో కలిసి కేక్ కట్ చేయిస్తున్న అమరేందర్‌రెడ్డి

తుర్కయంజాల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 11వ వార్డు రఘువీర్ కాలనీలోని కేర్ వారియర్స్ ఫౌండేషన్‌లోనీ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం పిల్లలకు పండ్లు,అల్పాహారము, భోజనం ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా రైతు బంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, నాయకులు కందాడ ముత్యంరెడ్డి, కళ్యాణ్‌నాయక్, కందాల బల్దేవ్‌రెడ్డి, కొండూరి వెంకటేష్, కొత్తకుర్మ కార్తీక్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమంకోసం సిఎం కెసిఆర్ కృషి : హోంమంత్రి

కేక్ కట్ చేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

అంధ బాలికలచే కేక్ కట్ చేయిస్తున్న వాసుదేవరెడ్డి

విద్యార్థులకు కంటి పరీక్షలు చేయిస్తున్న హబీబ్

కేక్ కట్ చేస్తున్న ఆజం అలీ, అజిత్‌రెడ్డి, సునరితారెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. అజంపుర డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయంలో సిఎం కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేకట్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమంకోసం సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆజం అలీ, బాబురావు, లాయక్‌అలీ, మహేష్, దానకర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

హయత్ హుస్సేన్ హబీబ్ ఆధ్వర్యంలో... చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హయత్ హుస్సేన్ హబీబ్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీస్ పాఠశాలలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించారు.

సునరితారెడ్డి ఆధ్వర్యంలో... మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లూరి రఘునందన్ రెడ్డి, తీగల అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఛైర్మన్ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో... వికలాంగుల సహకార సంస్థ ఛైర్మన్ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో అంధ బాలికల వసతి గృహంలో విద్యార్థులచే కేక్ కట్ చేయించారు.

కెసిఆర్ జన్మదినం సందర్భంగా నాయకుల సంబురాలు

విద్యార్థులతో భోజనం చేస్తున్న చైర్మన్ ఉప్పల

జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మహేష్‌యాదవ్

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ప్రభాత్ నగర్‌కాలనీలో మల్లికార్జున వృద్ధాశ్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణి, ఫణిగిరి కాలనీలోని ఆదర్శ ఫౌండేషన్ అనాథ పిల్లల మధ్య కేక్ కటింగ్ చేసి అల్పాహారం అందించి, కాలనీలో మొక్కలు కూడా నాటారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా నివాసంలో బొగ్గారపు శరత్‌చంద్ర, బొగ్గరపు వరుణ్‌చంద్ర ఆధ్వర్యంలో కేక్‌కటింగ్, మహిళలకు కుట్టుమిషన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాగలక్ష్మి, జయశ్రీ పాల్గొన్నారు.

చైతన్యపురిలో... సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను చైతన్యపురిడివిజన్ బిఆర్ఎస్అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్తా హాజరై కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు

కుట్టుమిషన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

బొగ్గారపు శరత్‌చంద్ర, బొగ్గరపు వరుణ్‌చంద్ర నర్సిరెడ్డి, కడియం మోహన్‌రాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ఆధ్వర్యంలో... కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నాగోల్ వాత్సల్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని అనాథ విద్యార్థులకు భోజనం అందజేసి వారితో సహపంతి భోజనం చేశారు.

డివిజన్ అభివృద్ధికి కృషి : భాగ్యలక్ష్మి

మలక్‌పేట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:మూసారాంబాగ్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని శాలివాహననగర్‌లో నిర్వహించిన బిజెపికార్నర్ మీటింగ్‌కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాని మోడి దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, దినేష్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

1008 కొబ్బరికాయలు కొట్టిన కామేష్‌రెడ్డి, విక్రంరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు

మొక్క నాటుతున్న తీగల కృష్ణారెడ్డి

కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేస్తున్న అర్జున్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడలోని చారిత్రక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పూజలు చేసి కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ 1008కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం లలితా నగర్ చౌరస్తాలో కేకు కట్ చేసి కేకులు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన తీగల... మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కాలేజీ క్యాంపస్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి తీగల హరినాథ్‌రెడ్డి, కోశాధికారి తీగల అమర్‌నాథ్‌రెడ్డి, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డమీది లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్స్ డివి రవిశంకర్, విజయ కూచన, వెంకట మురళికృష్ణ, వరప్రసాద్‌లతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో.. బడంగ్‌పేట్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో కార్పొరేటర్ సూర్జగంటి అర్జున్ ఆధ్వర్